తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
19 ఫిబ్రవరి 2024
పేజీలు : 08





## హెచ్ఐవి పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

**నల్లబెల్లి, ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** హెచ్ఐవి పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో నర్సింహమూర్తి అన్నారు. మంగళవారం మండలంలోని బొల్లోనిపల్లి గ్రామంలో వై ఆర్ జి కేర్ ఎల్ డబ్ల్యూ ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఎంపీడీవో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. హెచ్ఐవి ప్రధానంగా అసురక్షిత సూదులు వాడకం, హెచ్ఐవి ఉన్న తల్లిదండ్రుల నుండి పిల్లలకు రావడం, అసురక్షిత లైంగిక సంబంధాలు పెట్టుకోవడం, పరీక్షించని రక్తమార్పిడి జరగడం వలన హెచ్ఐవి ఒకరి నుండి మరొకరికి సంక్రమిస్తుందని అన్నారు. హెచ్ఐవి ఉన్న వారిపట్ల వివక్షత చూపకుండా ప్రజలతో సమానంగా చూడాలన్నారు. గ్రామాలలో హెచ్ఐవి గురించి అవగాహన కల్పిస్తున్న వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్ స్కీంను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రవి, పంచాయతీ కార్యదర్శి మౌలిక, వై ఆర్ జి కేర్ సూపర్వైజర్ రజిని, క్లస్టర్ వర్కర్ వీరన్న, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చి ఓట్లు అడగాలి

**కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలల కంటే ఎక్కువ ఉండదు.. మూడు ఎమ్మెల్సీ స్థానాలలో బిజెపి అభ్యర్థుల గెలుపు ఖాయం : కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 18 జనంసాక్షి :** కాంగ్రెస్ పార్టీ గత శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి మరోసారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో మోసం చేయడానికి ప్రయత్నిస్తుందని , పట్టభద్రులైన మేధావులు, ఉపాధ్యాయులు ఆలోచించి ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం నాడు మంచిర్యాల జిల్లాకేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌లో బీజేపీ జిల్లా శాఖ ఏర్పాటుచేసిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డితో కలసి హాజరయ్యారు . మంచిర్యాల బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముఖ్య అతిథి సంజయ్ కుమార్‌కు బాణాసంచా కాల్చి, గజమాలతో సత్కరించారు. మంచిర్యాల ఐబి నుండి వెంకటేశ్వర టాకీస్ మీదుగా కాలేజీ రోడ్ నుండి ఆత్మీయ సమ్మేళన నిర్వహిస్తున్న ఫంక్షన్ హాల్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా పట్టభద్రులను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడుతూ...ప్రజలను మోసం చేసి అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ ఆరు నెలల కన్నా ఎక్కువ ఉండదని ఆయన జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ లో అంతర్గత కుమ్ములాట వారిలో వారికే పడదని వచ్చేది బీజేపీ ప్రభుత్వాన్ని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలోకి 15% కమీషన్లు తీసుకొని కాంట్రాక్టర్లకు మాత్రం బిల్ లు సకాలంలో చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. బీజేపీ చెప్పిందే చేస్తోందని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మోడీ ప్రభుత్వం 10 లక్షల ఉద్యోగాలను ఇచ్చారని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో ఉద్యోగులు బీజేపీ వైపే ఉంటారని మూడుచోట్ల బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిలే గెలుస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ రెండూ ఒకటేనని, రాష్ట్ర ప్రభుత్వం కేసులు నమోదు చేస్తుందని బీఆర్ఎస్ నాయకులు ఢిల్లీలో అది నాయకులు కలిసి కేసులు మాఫీ చేయించు కుంటున్నారని ఆరోపించారు. కేసులు ఆరంభ శూరత్వం తప్ప అరెస్టులు లేవని రెండు ఒకటేనని పేర్కొన్నారు. దానికి మద్దతుగానే ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను పోటీలోకి దింపలేదని పేర్కొన్నారు . అధికార కాంగ్రెస్ పార్టీకే అభ్యర్థుల కరువు కొరత ఉందని ఎద్దేవా చేశారు. ఉపాధ్యాయుల సమస్యలపై బీజేపీ పార్టీ అప్పటి రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడి జైలుకు కూడా వెళ్లి వచ్చిందని గుర్తు చేశారు. మీ సమస్యల కోసం పోరాడే పార్టీలకు ఓటు వేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం కుల గణన విషయంలో కూడా నిర్లక్ష్యం గా వివరించిందని తెలిపారు. బీసీల సంఖ్యను తక్కువ చేసి చూపించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ బీజేపీ ఎమ్మెల్యే హరీష్ బాబు కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి బీజేపీ జిల్లా నాయకులు ఎర్రబెల్లి రఘునాథ్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్ గౌడ్,మల్లారెడ్డి పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలపై నరోత్తంరెడ్డికి పూర్తి పట్టు

**బిజెపి ఉపాధ్యాయ శాసన మండలి అభ్యర్థి ములుగు జిల్లాలో విస్తృత ప్రచారం**



**ఏటూరునాగారం, ఫిబ్రవరి 18, జనంసాక్షి :** వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలకు సంబంధించి ఏటూరునాగారం జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు వినుకోళ్లు చక్రవర్తి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా భారతీయ జనతా పార్టీ అదిలాబాద్ ఎంపీ గోడే నగేష్, బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి పాల్గొని ఎమ్మెల్సీ ఎన్నికలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా అదిలాబాద్ ఎంపీ గోడే నగేష్ మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ వరంగల్, నల్గొండ, ఖమ్మం అభ్యర్థిగా పులి సరోత్తం రెడ్డి గారికి బిజెపి అభ్యర్థిగా అవకాశం కల్పించింది, సరోత్తం రెడ్డి ఉపాధ్యాయుల సమస్యలపై చాలా కాలంగా పోరాటం చేశారు. ఉపాధ్యాయుల ఎదుర్కొంటున్న సమస్యలపై పూర్తిగా అవగాహన ఉన్న వ్యక్తి పులి సరోత్తం రెడ్డి. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంగా బిఆర్ఎస్ పార్టీ ఉంది కానీ, బిఆర్ఎస్ పార్టీ అధికారం లో ఉన్నప్పుడు ఉపాధ్యాయులకు ఏమి చేయలేదు అదేవిధంగా ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ కూడా ఎన్నో హామీలు ఇచ్చి కూడా ఏమి చేయలేని పరిస్థితిలో ఉంది. కాబట్టి ఏ అభ్యర్థి గెలిచినా కూడా ప్రభుత్వాలకు వంత పాడేవారే కానీ, బిజెపి అభ్యర్థి ఉపాధ్యాయుల ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేసి కేంద్రప్రభుత్వం ద్వారా సమస్యల అమలుఅయ్యేందుకు కృషి చేస్తారని, కాబట్టి మేధావులు, ఉపాధ్యాయులు, ప్రైవేట్ ఉద్యోగులు, లెక్చరర్స్ ఆలోచించి మీ ఓటును రాబోవు 27 వ తేదీ న మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటే రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను చట్టసభలో మీ గొంతుకై పెద్దన్న పాత్ర పోషించి గళం లేవనెత్తగలుగుతారు, ప్రస్తుతం ఉన్న సమస్యలపై మాట్లాడగలుగుతారు. కాబట్టి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పులి సరోత్తం గెలిపించుకునే బాధ్యత మనందరి మీద ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి మాట్లాడుతూ ఏటూరునాగారం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే ప్రతి సమస్య పట్ల పనిచేసే వ్యక్తికి పట్టం కట్టాలని, ఉపాధ్యాయులు, మేధావులు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక గెలిపిస్తే ఉద్యోగుల సమస్యలకు నేను ఎప్పటికప్పుడు మీ వెంటే ఉండి ప్రతి సమస్యపై పోరాటం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్ల బుచ్చయ్య, సురేందర్, పోడెం రవీందర్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్ధన్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గద్దల హరిబాబు, కన్నాయిగూడెం మండల అధ్యక్షురాలు దుర్గం సమ్మక్క, పానుగంటి సంగీత, మండల ప్రధాన కార్యదర్శిలు కర్ణ సంపత్, గద్దల ప్రణయ్, యువ మోర్చా మండల అధ్యక్షులు పేయ్యల రాకేష్, కన్నాయిగూడెం యువ మోర్చా మండల అధ్యక్షులు జనగం ఆనంద్, కిషన్ మోర్చా మండల అధ్యక్షులు ఎలకపల్లి శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు లోటపెట్టల అజిత్, ఎర్రెల్ల ఎల్లయ్య, మండల కార్యదర్శి నరాల రవి, బొల్లె శ్రీనివాస్, అటికే నాగేశ్వరరావు, దుర్గం శ్రావణ్ కుమార్, టిపియూఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు డ్రైనేజీ సమస్య పరిష్కారం



**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని రంగసాయిపేట తెలంగాణ కాలనీ లో ఏర్పడిన డ్రైనేజీ సమస్య పరిష్కారం అయింది. ఈ మేరకు మంగళవారం వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీవాక్కడే అటవీ పర్యావరణ మంత్రి కొండ సురేఖ ఆదేశాల మేరకు తెలంగాణ కాలనీ సందర్శించారు. గత చాలా ఏళ్లుగా ఇక్కడి గృహవాసులు పడుతున్న డ్రైనేజీ సమస్య బాధలను కమిషనర్ కు కాలనీవాసులు వివరించారు. ఈ క్రమంలో కాలనీవాసుల ఇబ్బందులను అర్థం చేసుకొని మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు డ్రైనేజీ సమస్యను తీర్చడంలో భాగంగా ఇటు ఆ ప్రాంతంలో నిర్మించిన అపార్ట్మెంట్ వారితోపాటు స్థానిక కాంగ్రెస్ నాయకుడు కిలా వరంగల్ పిఎసిఎస్ చైర్మన్ కెదల జనార్ధన్ తోపాటు పుప్పాల రవీందర్ మొదలైన వారితో మాట్లాడడం జరిగింది. అంతేకాకుండా సమస్య పరిష్కరించడంలో కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజు తో పాటు మరి కొందరు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఈ క్రమంలో తెలంగాణ కాలనీ లో మురికినీరులు మోరి ద్వారా ఉరుసు బైపాస్ రోడ్డుకు కలిపేలా కాలువ తీయడం జరిగింది. దీంతో అపరిష్కృతంగా ఉన్న తెలంగాణ కాలనీ సమస్య తీరింది. ఈ క్రమంలో కాలనీవాసులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. తమ సమస్య పరిష్కరించడంలో కృషి చేసిన మంత్రి కొండా సురేఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్టీఐ ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నిక

### జిల్లా ప్రధాన కార్యదర్శి గా మూల సుమన్ గౌడ్



**భూపాలపల్లి, ఫిబ్రవరి 18 (జనం సాక్షి):** సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గా భూపాలపల్లి మండలం, గొర్లవేడు గ్రామానికి చెందిన మూల సుమన్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైయినా సుమన్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని, ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని, సొసైటీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సహ చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమన్నారు. తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు కూ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు వేమన ఆధ్యాత్మిక పద్యాల పుస్తకాల అందజేత

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 18 (జనం సాక్షి):** మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ లో చదువుతున్న విద్యార్థులకు వేమన ఆధ్యాత్మిక పుస్తకాలను మంగళవారం అందజేశారు. పాఠశాలలో పనిచేస్తున్న ముదురు పద్మ అనే ఉపాధ్యాయురాలు అందించిన పుస్తకాలను సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి విద్యార్థులకు ఉచితంగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## చౌరస్తాలో భారీ కేడ్లు ఏర్పాటు చేసిన పోలీసులు

**పాలకుర్తి, ఫిబ్రవరి 18(జనంసాక్షి)** ప్రమాదాలను నివారించేందుకు పోలీసులు మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో మంగళవారం భారీకేడ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మహేందర్రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రం అయిన పాలకుర్తి రోజు రోజుకు అభివృద్ధి చెందుతుండడంతో ప్రమాదాలు కూడా అదే రీతిలో జరుగుతున్నాయని వాటిని నివారించేందుకు దర్దేపల్లి, విస్నూరు, రూట్లలో భారీకేడ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లనే ప్రమాదాలు జరగుతున్నట్లు తెలిపారు. అతివేగంగా వాహనాలు నడుపరాదని సూచించారు. ఎస్సై డి. పవన కుమార్, లింగారెడ్డి, పోలీస్ సిబ్బంది రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు,




## గుండెపోటుతో వ్యక్తి మృతి



**పాలకుర్తి, ఫిబ్రవరి 18 (జనంసాక్షి)** మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన ఎండి. ఖాజామియా (45) అనే వ్యక్తి గుండెపోటుతో మృతి చెందిన ఘటన మండల కేంద్రంలోని బస్టాండ్ లో మంగళవారం జరిగింది. స్థానిక ఎస్సై పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పాలకురి లో ఓ వెల్డింగ్ షాపులో పని చేస్తున్న ఖాజామియా గుండెనొప్పితో బాధపడుతున్నాడు. సాయంత్రం పని ముగించుకొని బస్టాండ్లో కి వెళ్లి అరుగుపై పడుకొని నిద్రలోనే గుండెపోటు రాగా మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి సోదరుడు పకీర్ అబ్దుల్ పిర్యాదు మేరకు కేసునమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం జనగాం ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు,

## యథేచ్ఛగా మట్టి తవ్వకం

### విచ్చలవిడిగా మట్టి అక్రమ తరలింపు



**భీమదేవరపల్లి:ఫిబ్రవరి 18(జనంసాక్షి) :** అక్రమార్కులకు అదుపు లేకుండాపోతోంది. అనుమతి లేకుండానే హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామ శివారు ప్రాంతంలో అక్రమంగా మట్టిని వేళాపాళా లేకుండా తరలిస్తున్నారు. ఈదందా మూడుపు వ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. జేసీబీతో లారీలో లోడు చేసుకొని దర్జాగా బైటికి తోలుతున్నారు. ప్రతీ రాత్రి పదుల సంఖ్యలో గమ్యానికి చేరుస్తున్నట్టు సమాచారం. మట్టి మాఫియా ఇష్టారీతిన మట్టి దందా చేస్తున్నా అధికారులు ఎవరు దృష్టి సారించకపోవడం గమనార్హం. టిప్పర్ మట్టిని రూ. 8 వేలు నుంచి రూ. 10వే లు వరకు విక్రయిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నా రు. రోజూ 20 నుంచి 30 టిప్పర్ల మట్టి బయటికి తరలివెళ్తాంది. రెండు నెలలుగా పెద్ద ఎత్తున మట్టి విక్రయాలు చేపట్టినట్లు స్థానికులు చెబుతున్నారు.

## చిరుతపల్లి -2ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఏటిడిఓ

**నూగూర్ వెంకటాపురం ఫిబ్రవరి 18(జనం సాక్షి ):**ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లోని చిరుతపల్లి -2ఆశ్రమ బాలికల పాఠశాలను ఏటిడిఓ క్షేత్రయ్య సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడు తూ పదవ తరగతి 100% పెంచాలని ఉపాధ్యాయులకు తగు చూచనలు చేశారు. విద్యతో అన్ని సాధ్యమౌతాయి అని అన్నారు. విద్యార్థుల వంట, టాయిలెట్స్, పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్య విషయం లో తగు జాగ్రత్త పాటించాలని, ఏఎన్ఎం అందుబాటులో ఉండాలని అన్నారు. పాఠశాల లో ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సపక నాగరాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఈర్య తండ అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన

**చెన్నారావుపేట, ఫిబ్రవరి18(జనం సాక్షి):** చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఈర్య తండా అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం చిన్నారులకు అంగన్వాడి టీచర్ మేడి సరోజన ఆధ్వర్యంలో అన్నప్రాసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ధర్మసోతు రమ్యశ్రీ-లింగయ్య దంపతుల ద్వితీయ కుమారుడు లక్కీకి అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు ఆరాధన, గుగులోతు అనిత, లలిత, ధర్మసోతు శిరీష, రోజా, నేజీ, కళ్యాణి, చిన్నారులు పాల్గొన్నారు.



## ఆకస్మికంగా కేజీబీవీ పాఠశాల తనిఖీ

**దస్తూరాబాద్ ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను, ఆహారాన్ని అందించాలని తహసీల్దార్ సర్ఫారాజ్ నవాజ్ అన్నారు. మంగళవారం మండలంలోని కేజీబీవీ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. వంట వారితో మాట్లాడి రోజు వారి భోజన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తిరుమల, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీఓ

**దస్తూరాబాద్ ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని మంగళవారం ఆర్డీఓ రత్నమాల పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం త్వరలో ఎమ్మెల్సీ ఎన్నికలను నిర్వహించనున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాన్ని పరిచలించడం జరిగిందని ఆమె అన్నారు. పోలింగ్ కేంద్రంలో గల గదులను, చుట్టూ ఉన్న పరిసరాలను, మౌలిక సదుపాయల గురించి వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సర్ఫారాజ్ నవాజ్, ఎస్ ఐ శంకర్, ఆర్ఐ గంగన్న, ప్రధానోపాధ్యాయుడు కోట వేణు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**రాయపర్తి,ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** రాయపర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించగా ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,మాజీ టీపీసీసీ సెక్రెటరీ బిల్లా సుధీర్ రెడ్డి,వర్దన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి,పాలకుర్తి దేవస్థానం చైర్మన్ కృష్ణమాచార్యులు,మహిళా నాయకురాలు వనజారాణి,నాయకులు మహేందర్ రెడ్డి,ఆకుల సురేందర్ రావు,గోవర్ధన్ రెడ్డి,ఉల్లెంగుల నరసయ్య,మహముద్,అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్



**భీమదేవరపల్లి:ఫిబ్రవరి 18(జనం సాక్షి) :** జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని. భీమదేవ రపల్లి మండలంలోని ములకనూరు కస్తూర్బాగాంధీ బాలికల విద్యలయం లో పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహించి. బహుమతులు ట్రస్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ( రిటైర్డ్ టీచర్ ) ప్రిన్సిపాల్ పి, జ్యోతి చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ సెక్టార్లో చదివే పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడులు అందించడం గణితం సైన్స్ సబ్జెక్టులలో టాలెంట్ టెస్టులు నిర్వహించి. బహుమతులు అందజేయడం అభినందనీయమని , విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని,బాగా చదివిన విద్యార్థి భవిష్యత్తులో మంచి స్థాయిలో స్థిరపడతాడని అన్నారు. అనంతరం మంచి ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు విద్యార్థులు డి. ఐశ్వర్య,జి. అర్చత,జిరిషిత లకు బహుమతులుగా శంకర్ నారాయణ డిక్షనరీలు మెమొంటోలు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీలత, శ్రీదేవి,శారద,రాధిక, జీవనజ్యోతి,శైలజ స్వరూప, పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ వామపక్ష పార్టీల నిరసన



**నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి18,(జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం రైతులను, కార్మికులను, పక్కనపెట్టి కార్పొరేట్ అనుకూల బడ్జెట్ను ప్రవేశపెట్టిందని వామపక్ష పార్టీల నాయకులు కే.రాజన్న. ఎస్ ఎన్ రెడ్డి,లు విమర్శించారు. మంగళవారం వామపక్ష పార్టీలు ఇచ్చిన దేశవ్యాప్త నిరసనలో భాగంగా జిల్లా కేంద్రంలో ,కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వ్యతిరేకిస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కె రాజన్న. మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం దేశంలో నిరుద్యోగం పెరిగిపోతూ ఉంటే, రైతాంగం తమ పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని, మా రుణాలన్నింటిని మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ఉంటే, వాటి గురించి కనీసం బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం దారుణం అని విమర్శించారు. ప్రధానంగా దేశవ్యాప్త నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పరిశ్రమల రూపకల్పనకు ఉపాధి పెంచే చర్యలు చేపట్టకపోవడం, మరోవైపు కార్పొరేట్లకు అనేక రాయితీలు ప్రకటిస్తూ బడ్జెట్‌ని రూపొందించడం ప్రభుత్వం యొక్క కార్పొరేట్ అనుకూల విధానాన్ని సూచిస్తున్నది అని విమర్శించారు. ఉపాధి హామీ లాంటి పథకాలకు నిధులను పెంచకుండా ప్రభుత్వం తగ్గించుకుంటూ. కనీసం 200 రోజుల పని, రోజుకు 600 రూపాయలు కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే రైతు కార్మిక ప్రజా అనుకూల బడ్జెట్లను మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు, ఉపాలి. ఎస్ గంగన్న. వెంకటేష్. మహమూద్. అనంతరావు దుర్గే.పుండలిక్. తదితరులు పాల్గొన్నారు.

# విలువ ఆధారిత పాల ఉత్పత్తులపై శిక్షణా కార్యక్రమం



**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రంలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి వారి షెడ్యూల్ కులాల లోపా ప్రణాళికల భాగంగా విలువ ఆధారిత పాల ఉత్పత్తుల పైన శిక్షణ కార్యక్రమం జరిగింది ఈ శిక్షణ కార్యక్రమంలో కె.వి.కె ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ రాజన్న మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారతదేశం పాల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉంది కానీ పాల ఎగుమతుల్లో మనము కేవలము 0.5% మాత్రమే చేస్తున్నాము. ఈ పాల ఉత్పత్తి అనేది సీజన్ పైన ఆధారపడి ఉంటుంది కొన్ని సీజన్లో అధికంగానూ కొన్ని సీజన్ లోతక్కువగాను ఉంటుంది కాబట్టి అధికంగా పాల ఉత్పత్తి ఉన్నప్పుడు మరియు ఇంట్రెస్ట్ ఫార్మర్స్ విలువ ఆధారిత పాల ఉత్పత్తులను కుటీర పరిశ్రమగా చేసుకొని తయారు చేసుకుంటే అధిక లాభాలను పొందవచ్చని సూచించారుడాక్టర్ అరుణ జ్యోతి గృహ విజ్ఞాన శాస్త్రవేత్త మాట్లాడుతూ పాల యొక్క పోషక విలువలు విలువ ఆధారిత ఉత్పత్తులైనటువంటి పన్నీరు కళాఖండు, వే ప్రోటీన్ తయారీ దాని వినియోగం గురించి రైతులకు వివరించారు. నర్సంపేట దుగ్గొండి పీఎంశ్రీస్కూల్ విద్యార్థుల కేవికెసందర్శననర్సంపేట దుగ్గొండి పీఎం శ్రీ స్కూల్స్ నుండి సుమారుగా 644 మంది విద్యార్థులు ఎడ్యుకేషనల్ విజిట్‌లో భాగంగా మమునూర్ కృషి విజ్ఞాన కేంద్రం సందర్శించారు. వారికి కేవి కే శాస్త్రవేత్తలు కృషి విజ్ఞాన కేంద్రం సేవలు మరియు కేంద్రంలోని బయో ఫ్లాక్ చేపల పెంపకం, వెర్మికంపోస్ట్ తయారీ, ప్లాస్టిక్ మల్చింగ్ పద్ధతిలో కూరగాయల పెంపకం , అజోల్లా ఉపయోగాలు , సోలార్ డ్రయియర్ వినియోగం పెరటిలో పెంచుకోవడానికి అనువైన కోళ్ల రకాలను ప్రత్యక్షంగా వివరించడం జరిగింది. అదేవిధంగా వ్యవసాయంలో ఉపయోగించే యాంత్రీకరణ పనిముట్లను విద్యార్థులచే ప్రత్యక్షంగా వీడింగ్ మరియు సోయింగ్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ రాజన్న, సౌమ్య, అరుణాజ్యోతి, రాజు , గణేష్ సాయికిరణ్ మరియు సాయి చంద్, శుషరుత్ పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ తనిఖీ



**దస్తూరాబాద్ ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** మండలంలోని రేవోజీపేట్ గ్రామ పంచాయతీని మంగళవారం డీఎల్పీవో రమేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించి, పల్లె ప్రకృతి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నర్సరీ, కంపోస్ట్ షెడ్‌లో వెర్మీ తయారీ గురించి గ్రామ పంచాయతీ సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. నర్సరీ లో జర్మినేషన్ చాలా తక్కువగా ఉన్నందున తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎంపీడీవో రమేష్, ఎంపీఓ రమేష్, పంచాయితీ కార్యదర్శి గోవర్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

# రెవిన్యూ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రీవెన్స్




**దస్తూరాబాద్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం రెవిన్యూ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం గ్రీవెన్స్ నిర్వహించడం జరిగిందని తహసిల్దార్ సర్ఫారాజ్ నవాజ్, ఎస్ ఐ శంకర్ తెలిపారు. ఇరువురు మాట్లాడుతూ భూమి సమస్యలపై, ఇసుక రవాణా పై, సామాజిక బహిష్కరణ పై, రాబోవు స్థానిక ఎన్నికల పై చర్చించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నర్సంపేట దుగ్గొండి పీఎంశ్రీ స్కూల్ విద్యార్థుల కేవికె సందర్శన



**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి18, (జనంసాక్షి) :** నర్సంపేట దుగ్గొండి పీఎం శ్రీ స్కూల్స్ నుండి సుమారుగా 644 మంది విద్యార్థులు ఎడ్యుకేషనల్ విజిట్‌లో భాగంగా మమునూర్ కృషి విజ్ఞాన కేంద్రం సందర్శించారు. వారికి కేవి కే శాస్త్రవేత్తలు కృషి విజ్ఞాన కేంద్రం సేవలు మరియు కేంద్రంలోని బయో ఫ్లాక్ చేపల పెంపకం, వెర్మికంపోస్ట్ తయారీ, ప్లాస్టిక్ మల్చింగ్ పద్ధతిలో కూరగాయల పెంపకం , అజోల్లా ఉపయోగాలు , సోలార్ డ్రయియర్ వినియోగం మరియు పెరటిలో పెంచుకోవడానికి అనువైన కోళ్ల రకాలను ప్రత్యక్షంగా వివరించడం జరిగింది. అదేవిధంగా వ్యవసాయంలో ఉపయోగించే యాంత్రీకరణ పనిముట్లను విద్యార్థులచే ప్రత్యక్షంగా వీడింగ్ సోయింగ్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ రాజన్న, సౌమ్య, అరుణాజ్యోతి, రాజు , గణేష్ సాయికిరణ్ మరియు సాయి చంద్, శుషరుత్ పాల్గొన్నారు.



# ప్రశ్నించే గొంతుకను గెలిపిద్దాం



**ముధోల్, ఫిబ్రవరి18,(జనంసాక్షి) :** ఈనెల 27న జరిగే పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకలను గెలిపించాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. గ్రాడ్యుయేట్ ,టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం భైంసా పట్టణంలోని ప్రైవేటు విద్యాసంస్థలలో పనిచేస్తున్న టీచర్లను , పట్టభద్రులను కలిసి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి సి.అంజిరెడ్డి ని, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్యలను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని.కోరుతూ బీజేపీ నాయకులు కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు, ఈ ప్రచార కార్యక్రమంలో ముధోల్ అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, జిల్లా ఉపాధ్యక్షులు తాలోడ్ శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ గౌతంపింగ్లె ఎమ్మెల్సీ ఎన్నికల పట్టణ కన్వీనర్ బండారు దిలీప్ మరియు రాజశేఖర్ పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ



**ఖానాపూర్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** పట్టణంలోని వ్యాపారి గడ్డం సంధ్య కిషన్ రెడ్డి దంపతులు వారి కూతురు వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేశారు. మంగళవారం స్థానిక కూరగాయల మార్కెట్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ సేవలో తమ వంతు బాధ్యతగా చిరు వ్యాపారులకు వేసవి తాపాన్ని నివారించాలనే లక్ష్యంతో గొడుగులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పడాల రాజశేఖర్, నాయకులు నాయిని సంతోష్, రవి లతో పాటు పడాల ప్రభాకర్, ప్రశాంత్ రెడ్డి, మహాజన్ జితేందర్, చిన్న, రామ్ రెడ్డి, జన్నారపు శంకర్, పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతికతను సద్వినియోగ పరుచుకోవాలి

◆ **జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ మల్లారెడ్డి**



**గోవిందరావుపేట,(జనంసాక్షి) :** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొవాలని క్వాలిటీ కోఆర్డినేటర్ మల్లారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చల్వాయి ఉన్నత పాఠశాలలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా హిందీ పాఠశాల సముదాయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యా బోధన ప్రక్రియలో భాగంగా ఆధునిక సాంకేతికతను విరివిగా ఉపయోగించి విద్యార్థులను సమకాలీన ప్రపంచంలో పోటీకి ధీటుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. నూతన విద్యా విధానం సాంకేతికతకు పెద్దపీట వేస్తోందని ఉపాధ్యాయులంతా ఇట్టి విషయాన్ని దృష్టియందుంచుకొని కొని దృశ్య శ్రవణం మాధ్యమాల సహాయంతో పిల్లలకు ఎప్పటికప్పుడు నూతన విజ్ఞానం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల విద్యాశాఖ అధికారి దివాకర్‌తో పాటు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్ రెడ్డి,రాష్ట్ర రిసోర్స్ గ్రూప్ సభ్యులు షేక్ హాజీ నూరానీ, జిల్లా రిసోర్స్ పర్సన్ పాద్య రవి మండల రిసోర్స్ పర్సన్ శ్రీనివాసరావు ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు నైపుణ్యాన్నీ పెంపొందించికోవాలి

◆ **డిప్యూటీ అర్ఎం ప్రవీణ్ కుమార్**



**నిర్మల్ బ్యూరో,(జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని ఆర్టిసి డిపోలో డిఎం ప్రతిమారెడ్డి ఆధ్వర్యంలో ప్రోజెక్టర్ ద్వారా పవర్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఆదిలాబాద్ రీజియన్ డిప్యూటీ ఆర్.ఎం.ప్రవీణ్ కుమార్ హాజరై ప్రసంగించారు. ఆర్టీసీ ఉద్యోగుల్లో నైపుణ్యాన్ని,సృజనాత్మకతను పెంచుకోవడానికి ఈ ప్రోగ్రామ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఉద్యోగులు ఇది నాది ఈ సంస్థ నాది అని పనిచేయాలని,అప్పుడే మనం తృప్తి చెందుతామని,ప్రతి ఒక్క ఉద్యోగి స్వంత పనిలాగా భావించి పనిచేయాలని,ప్రయాణికుల మన్ననలు పొందాలని,ప్రయాణికుల పట్ల మార్యదగా ప్రవర్తించాలని,ప్రయాణికుడు మనపై ఆధార పడి లెడని ప్రాణికుని పైనే మనం ఆధారపడి ఉన్నామని అందరూ ఆలోచించాలని తెలిపారు. డిపోమేనేజర్ ప్రతిమారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రోగ్రామ్ ద్వారా అందరూ నేర్చుకోవలసింది ఎంతో ఉందని,ఈ క్లాసులు రోజు ఉంటాయని,మన డిపోలో ఉన్న ప్రతి ఉద్యోగి ఈ క్లాసులకు రావాలని ప్రతి రోజు ఉదయం 9 గం!! ల నుండి సాయంత్రం 5 గం!! ల వరకు నిర్వహిస్తామని తెలిపారు.కార్యక్రమములో అసిస్టెంట్ మేనేజర్ ఐ. రాజశేఖర్,ఏ.ఈ.( ఎం) నవీణ్ కుమార్,ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి

◆ **వైద్యాధికారులు సూపర్వైజర్ స్టాఫ్‌తో సమీక్ష**



**వరంగల్ ఎంజీఎం, ఫిబ్రవరి 18(జనంసాక్షి):**వరంగల్ జిల్లా మీటింగ్ హాల్ నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గీసుకొండ ,రాయపర్తి( డబ్ల్యు) వైద్యాధికారులు మరియు సూపర్వైజర్ స్టాప్ తో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు పూర్తి చేయాలని సూచించడం జరిగినది. అందులో ప్రధానంగా మాతా శిశు సంరక్షణ, వ్యాక్సినేషన్, సాధారణ ప్రసవాలు ,టిబి నోటిఫికేషన్ ,పల్లె దావకానలలో సంక్రమిత, అసంక్రమిత వ్యాధుల గురించి అప్డేట్ చేయడంలో కొన్ని ఆరోగ్య ఉప కేంద్రాల సిబ్బంది నిర్లక్ష్యంగా చేయనందుకు వారిని ప్రశ్నించి పూర్తి చేయాలని హెచ్చరించడం జరిగినది. ప్రతి ఉద్యోగి తమ ఉద్యోగ ధర్మమును, సమయపాలనను పాటించాలని హెచ్చరించడం జరిగినది. డిప్యూటీ డిఎంహెచ్వో /డి ఐ ఓ డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ వ్యాక్సినేషన్ 100 % పూర్తి చేయాలని నిర్దేశించడం జరిగినది .డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మోహన్ సింగ్ మాట్లాడుతూ టీబీ వ్యాక్సినేషన్, టీబి నోటిఫికేషన్ పూర్తి చేయాలని కోరడం జరిగినది. ఎన్‌సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ 30 సంవత్సరాలు పైబడిన వారందరినీ తగిన పరీక్షలు చేసి డాక్టర్ చే వ్యాధి నిర్ధారణ చేసి హైపర్ టెన్షన్, మధుమేహము, క్యాన్సర్ వ్యాధి నిర్ధారణలు చేసి తగిన చికిత్సలు అందించాలని కోరినారు .మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారిని డాక్టర్ అర్చన మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీని త్వరగా నమోదు చేస్తూ వారికి టీడీ వ్యాక్సినేషన్, రక్తహీనత లేకుండా ఐఎఫ్ఏ గోళీలు అందించాలని, మూడు చెకప్‌లు పూర్తి చేసి డాక్టర్ చే పరీక్షలు చేయించాలని వారిని సాధారణ ప్రసవాల వైపు మళ్ళించాలని కోరడం జరిగినది. ప్రతి ఇండికేటర్ ను ఆన్లైన్‌లో అప్డేట్ చేయాలని తెలిపినారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ పల్లె దవాఖాంలో అందించే అన్ని సేవలను ఆన్లైన్లో ఎంటర్ చేయాలని తెలిపినారు. ఈ కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ మోహన్ సింగ్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవీందర్, మాతృ శిశు సంరక్షణ అధికారిని డాక్టర్ అర్చన, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరాల ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ కుమార్ ,డాక్టర్లు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఇన్చార్జి డిపిహెచ్ఎన్ఓ జ్ఞాన సుందరి ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సూపర్వైజర్ స్టాప్ ,డిపిఓ అర్చన ,డిడిఎం నితిన్ రెడ్డి మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టభద్రుల సమస్యల సాధనకై పోరాటం చేస్తా

◆ **స్వతంత్ర అభ్యర్థి శేఖర్ రావు**



**ఖానాపూర్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :**పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు స్పష్టం చేశారు. మంగళవారం పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో ఆయన ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘ నాయకులు, పట్టభద్రులతో ఆయన మాట్లాడారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు, ఎస్ఎస్ఏ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ వర్తింపజేస్తూ సర్వీస్ రెగ్యులర్ చేసేలా కృషి చేస్తానని అన్నారు. సిపిఎస్ రద్దు కోసం కృషి చేసి ఓపిఎస్ విధానాన్ని అమలులోకి తెచ్చే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని, 41 సిఆర్సి చట్టంలో సవరణ చేసేందుకు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. జూనియర్ లాయర్లకి స్టైపెండ్, ప్రైవేటు పాఠశాలల్లో పని చేస్తున్న సిబ్బంది, జర్నలిస్టులకు ప్రభుత్వం ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు మంజూరు అయ్యేవిధంగా కృషి చేస్తానని ఆయన అన్నారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి పోరాడేందుకు తనకు అవకాశం కల్పించాలని, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎమ్మెల్సీగా గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి పడాల ప్రభాకర్, ఖానాపూర్ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పుప్పాల మలేష్, విద్యాలత, ఉపాధ్యక్షుడు సాంకేత్, రాష్ట్ర బాధ్యుడు మనోహర్ స్వామి, ముఖ్య సలహాదారులు మధిర శ్రీనివాస్, గాండ్ల శ్రీనివాస్, ప్రవీణ్ గౌడ్, యు.శంకర్, ఏ.శంకర్, బి.వెంకటేష్, మాజీ ఎంపీటీసీ కొండాడి గంగారావు, తదితరులు ఉన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయిలి



**బోథ్,ఫిబ్రవరి 18(జనంసాక్షి) :**క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో లాల్ పిచ్ మైదానంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఎంఎల్ఏ కప్ క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని చిన్నతనం నుండే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలలో మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్ శ్రీధర్ రెడ్డి శ్రీనివాస్ ప్రశాంత్,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం



**మహదేవపూర్,ఫిబ్రవరి18 (జనంసాక్షి) :**భూపాల్ పల్లిజిల్లా డిఎంఅండ్ హెచ్ ఓ మధుసూదన్. ఆదేశాలమేరకు కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుస్మిత ఆధ్వర్యంలో మంగళవారంరోజున అన్నారంసబ్ సెంటర్ లోనినాగేపల్లి గ్రామములో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరానికి వచ్చిన 38 మందికి వైద్య పరీక్షలుచేసి14 మందికి రక్తనమూనాలు సేకరించి 14 మలేరియా రాపిడ్ టెస్టులు చేసిమందులు పంపిణీ చేసినారు. అనంతరం వైద్య సిబ్బందితో కలిసి గ్రామములో ఇంటిఇంటికి తిరిగిడ్రై డే చేస్తూ,శానిటేషన్ పరీక్షించి నీటినిల్వలలో తిమోపాస్ వేస్తూ ప్రజలకు దోమలు వృద్ధి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కలిపించినట్లు వైద్యాధికారి డాక్టర్ సుస్మిత తెలిపినారు. ఈ కార్యక్రమంలోడాక్టర్ రమ్య.సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్, మండల పంచాయతీ ఆఫీసర్ ప్రసాద్. పి హెచ్ ఎన్ నీరజ. హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య,ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్.పంచాయతీ కార్యదర్శి సురేష్. ఏఎన్‌యం విజయ.ఆశ వర్కర్స్ జరీనా. దేవేంద్ర, సంధ్య. పంచాయతీ సిబ్బంది రమేష్ సమ్మయ్య. జగదీష్.ప్రజలు పాల్గొన్నారు.

# సమన్వయ సమావేశం



**ఖానాపూర్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :**పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సుజాత ఎస్సై రాహుల్ గైక్వాడ్‌తో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ సమావేశం సందర్భంగా పలు శాఖాపరమైన అంశాలపై చర్చించారు. పోలీస్ శాఖలో రెవెన్యూ శాఖకు సంబంధించిన కేసులపై వివరణ ఇచ్చుకున్నారు. అలాగే రెవెన్యూ శాఖకు సంబంధించిన పోలీసు శాఖకు సంబంధించి కేసులపై వివరాలను చర్చించారు. శాఖా పరమైన సమస్యలను సమన్వయపరచుకునేందుకే ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు తహసిల్దార్ సుజాత తెలిపారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**ఖానాపూర్ ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :**అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు తహసిల్దార్ సుజాత తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే పట్టుబడ్డ ఇసుక ట్రాక్టర్‌కు అపరాధ రుసుము వేస్తామని అన్నారు. కాగా ఎలాంటి నంబరు ప్లేట్ బిగించకుండా ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

# పోలింగ్ స్టేషన్ల పరిశీలన



**ఖానాపూర్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :**రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని ఆర్డీఓ రత్న కళ్యాణి పరిశీలించారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఆమె మాట్లాడారు. పోలింగ్ బూత్‌ల నిర్వహణలో ఏమాత్రం అలసత్వం వహించకూడదని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. ఆమె వెంట తహసిల్దార్ సుజాత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నగేష్, తదితరులు ఉన్నారు.

## వ్యాపారం కోసం కాదు సేవ కోసం వస్తున్నా

◆ **ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు**



**నిర్మల్ బ్యూరో,ఫిబ్రవరి18,(జనంసాక్షి,)** : మంగళవారం పట్టణంలోని ప్రైవేట్ పాఠశాల టీచర్‌ల పాటు , పట్టభద్రుల తో కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి ముఖాముఖి జరిపారు. ఈ సందర్భంగా యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ తనను గెలిపించినట్లయితే ఆరు సంవత్సరాల కాలానికి పొందే జీతం మొత్తాన్ని ఉమ్మడి ఆదిలాబాద్ -కరీంనగర్-నిజామాబాద్ -మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నిజయోజక వర్గ నిరుద్యోగుల , ప్రైవేట్ ఉపాధ్యాయుల సంక్షేమానికి ఉపయోగిస్తానని హామీ ఇచ్చారు . తనకు గన్ మెన్ లు అవసరం లేదని మీలో ఒకడిగా వుంటూ నిరుద్యోగుల సమస్యలపై గళం విప్పుతానని హామీ ఇచ్చారు . అలాగే ప్రైవేట్ టీచర్స్ కు, నిరుద్యోగులకు 3 లక్షల హెల్త్ ఇన్సూరెన్సు కలిపిస్తానని హామీ ఇచ్చారు .ఈ నెల 27 నా జరిగే ఎన్నికలలో సీరియల్ నంబర్ :47 పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను ఆ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రాస్మా నిర్మల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పుంద్రూ సుధాకర్ రెడ్డి ,స్టేట్ ఈసి మెంబెర్ షబ్బీర్ ,నిర్మల్ జిల్లా ట్రస్మా సెక్రటరీ పాడాల ప్రభాకర్ ,జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతిర్మయి, నిర్మల్ టౌన్ ప్రెసిడెంట్ అయ్యన్నగారీ శ్రీధర్ , జిల్లా వైస్ ప్రెసిడెంట్ అబ్బాస్‌లు పాల్గొన్నారు .

## ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలి

◆ **ఎంపీడీవో బి. రమేష్**



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాబ్యూరో,(జనంసాక్షి)** : ఉపాధి హామీ కూలీలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని కాగజ్ నగర్ ఎంపీడీవో బి. రమేష్ కోరారు. మంగళవారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని కోసిని గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులను ఎంపీడీవో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కూలీలకు ఉపాధి కల్పించేందుకు వందరోజులపాటు పనులు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో బుచ్చన్న, పంచాయతీ కార్యదర్శి కలీం, ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి హై స్కూల్‌ను సందర్శించిన జిల్లా పరిశీలక బృందం

◆ పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలి ◆ జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుజన్ తేజ



**చెన్నారావుపేట, ఫిబ్రవరి18(జనంసాక్షి):** మార్చి 21 నుంచి జరగబోయే పదో తరగతి పరీక్షల నేపథ్యంలో అంతర్గత మార్కుల నమోదు ప్రక్రియలో భాగంగా మంగళవారం మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల నిర్మాణాత్మక మూల్యాంకనం రికార్డులను జిల్లా పరిశీలక బృందం పరిశీలించింది. విద్యార్థుల సామర్థ్యాల ఆధారంగా తెలుగు, హిందీ, ఆంగ్లం, గణితం, సామాన్య, సాంఘిక శాస్త్రాల్లో ప్రతీ సబ్జెక్టుకు 20 మార్కుల చొప్పున నమోదును పరిశీలన చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలను, అంతర్గత మూల్యాంకనమును పరిశీలన చేయడానికి బృందాలను విద్యాశాఖ ఏర్పాటు చేసింది. పాపయ్యపేట స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ బి.ప్రభాకర్ రావు నేతృత్వంలో కొండా కృష్ణమూర్తి, నల్ల తీగల యాకయ్య సబ్జెక్టుల వారిగా విద్యార్థులకు కేటాయించిన మార్కులను, నోట్ పుస్తకాలను పరిశీలించారు. మార్కులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని హెచ్‌ఎం జయ, పరీక్షల విభాగం ఇంచార్జ్ శ్రీరామ్ సునీత తెలిపారు. అంతర్గత మూల్యాంకనాన్ని జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉంద్రాతి సుజన్ తేజ కూడా పరిశీలించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయుల పాఠ్యాంశ బోధనను పరిశీలించారు. విద్యార్థులలో కనీస అభ్యసన సమస్యలను సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సుజన్ తేజ కోరారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి ఉప్పరపల్లి పాఠశాల యొక్క పేరును నిలబెట్టాలని, అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను జిల్లా విద్యాశాఖ, జిల్లా కలెక్టర్ తరపున సన్మానిస్తామని తెలిపారు. అలాగే విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

# పల్గులలో పులి సంచారం కలకలం





**కాళేశ్వరం, ఫిబ్రవరి18(జనంసాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో పెద్దపులి సంచారం ప్రజలను భయాందోళనకు గురిచేస్తుంది.పల్గుల గ్రామ అడవిలో పెద్దపులి సంచరిస్తుంది.దీంతో స్తానికులు భయభ్రాంతులకు లోనవుతున్నారు. పలుగుల గ్రామానికి చెందిన నిట్టూరి బాపు అనే రైతు ఎండ్లబండిలో అడవి మార్గం ద్వారా చేనుకు వెళ్తుండగా దారిలో ఒక్కసారిగా పులిని చూసి భయంతో వణికిపోయాడు. అక్కడినుండి హూటాహుటిన భయంతో గ్రామంలోకి వచ్చి స్తానికులకు సమాచారం ఇచ్చాడు. స్తానికులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఫారెస్ట్ అధికారులు అడవిలో పులి పాదముద్రల ఆనవాళ్లు గుర్తించారు..పులి ఎటువైపు నుండి వచ్చింది,ఎటు వెళ్లి ఉంటుందని అడవిలో అన్వేషిస్తున్నారు.కుంటలు,వాగుల వద్ద పులి నీళ్లు త్రాగిన ఆనవాళ్లు పాదముద్రలు గుర్తించారు. గతేడాది ఇదే ప్రాంతంలో పులి సంచరించి గోదావరి నది దాటి మంచిర్యాల జిల్లాకు వెళ్లిపోయింది. ఇప్పుడు కూడ అటువైపు వెళ్లే అవకాశం ఉందని అటవీశాఖ అధికారులు భావిస్తున్నారు. నిన్న కాళేశ్వరం జీపి పరిధిలోని పూస్కుపల్లి ఇసుక క్వారీ వద్ద పులి అడుగులను స్తానికులు చూశారు. గత పది రోజులుగా కాటారం,మహదేవపూర్ రేంజి అడవుల్లో పెద్దపులి సంచరిస్తూ భయానికి గురిచేస్తుంది.

# నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

◆ తాండూర్ సీఐ కుమారస్వామి



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 18, (జనంసాక్షి) :**నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహించినట్లు తాండూర్ సీఐ కుమారస్వామి అన్నారు. మంగళవారం బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ సర్కిల్ మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మాదారం టౌన్ షిప్ లో కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనర్ వి శ్రీనివాసరావు, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ఆదేశాల మేరకు నిర్భంద తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేని 50 ద్విచక్ర వాహనాలను, 10 ఆటోలను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ కుమారస్వామి మాట్లాడుతూ నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి, ఎవరైనా కొత్త వ్యక్తులు గాని, నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుసుకునేందుకు, చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నారా అనే విషయాలు తెలుసుకునేందుకు ఈకార్యక్రమం నిర్వహించమన్నారు.వాహనదారులు తప్పకుండా అన్ని డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, పొల్యూషన్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించిన వారికి కొత్త చట్టాలలో జరిమానాలు, శిక్షలు పెంచడం జరిగిందన్న విషయన్ని ప్రజలు గ్రహించాలని అన్నారు.ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కాలనీలలో ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే పోలీస్ లేదా డయల్ 100కు ఫోన్ చేసిన వెంటనే చర్యలు చేపడతామన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చన్నారు. సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలనీ, మొబైల్ ఫోన్స్ లను జాగ్రత్తగా వినియోగించాలని, చిన్న చిన్న తప్పులతో విలువైన డబ్బులను పోగొట్టుకోవద్దు అని, ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 కు కాల్ చేయలని లేదా లోకల్ పోలీస్ లను సంప్రదించాలని అన్నారు. అనంతరం పోక్సో కేసుల నమోదు, శిక్షలు , బాల్య వివాహాలు, బాల్య కార్మిక వ్యవస్థ పర్యవ్యసనం గురించి, ట్రాపిక్ రూల్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్, మాదారం ఎస్సై సౌజన్య, పోలీస్ సిబ్బంది, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా అష్టదళ పాద పద్మారాధన పూజ



**స్టేషన్ ఘన్పూర్, ఫిబ్రవరి 18 , (జనంసాక్షి) :** చిల్పూర్ మండలకేంద్రంలో చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం పుర స్కరించుకొని శ్రీస్వామివారికి అష్టదళ పాద పద్మారాధన పూజ బంగారు పద్మాలతో అంగరంగ వైభవంగా అర్చకులు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్య క్రమానికి దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, కిరణ్మయి దంపతులు516రూపాయలు చెల్లించి పూజ జరిపించుకున్నారు. అదేవిధంగా అన్నమనేని హను మాన్ ప్రసాద్ అనుష,కుమరుడు అరూష్, జక్కనగారి వెంకట్ సాయి కీర్తన పూజ జరుపించుకున్నారు.వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదములు స్వీకరిం చినారు.ఈ కార్యక్రమం కార్యనిర్వాహణాధికారి లక్ష్మీ ప్రసన్న, ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు గనగోని రమేశ్, జూనియర్ అసిస్టెంట్ కే మోహన్ , ప్రధాన అర్చకుడు బి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు రికా ర్డు అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన 10వ తరగతి అంతర్గత మార్కుల పరిశీలన



**మరిపెడ ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :**ఈ నెల 14వ తేది నుండి 18 వ తేది వరకు మరిపెడ మండలంలో గెజిటెడ్ హెడ్ మాస్టర్ అనంతరావు మరియు ఆంగ్ల ఉపాధ్యాయులు బయగాని రామ్మోహన్, గణిత ఉపాధ్యాయులు ఎన్. పవన్ కుమార్ లతో కూడిన ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్ టీం, పదవ తరగతిలో పాఠశాల స్థాయిలో వేసే నిర్మాణాత్మక మూల్యాంకనం 20 మార్కుల అంతర్గత మార్కులను మరిపెడ మండలంలోని జడ్పిహెచ్ఎస్ గుండెపుడి, మహాత్మ జ్యోతిబాపూలే మరిపెడ, జడ్పీహెచ్ఎస్ తానంచెర్ల, భారతి విద్యా మందిర్ మరిపెడ, సెయింట్ అగస్టీన్ మరిపెడ, మాంటిసోరి మరిపెడ, మోడల్ స్కూల్ మరిపెడ, సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ మరిపెడ లో పరిశీలించారు. ఇందులో భాగంగా ఆయా పాఠశాలల్లో 10వ తరగతుల్లో నిర్మాణాత్మక మూల్యాంకనంలో 20 మార్కులను వేసే విషయంలో ఉపాధ్యాయ బృందానికి తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఇలా సరి చేసినటువంటి మార్కుల జాబితాను ఈ నెల 21వ తేది నుండి 28వ తేది వరకు ఆన్లైన్‌లో అప్లోడ్ చేయవలసి ఉంటుందనీ వారు తెలిపారు.ఈ ఇంటర్నల్ మార్కుల పరిశీలన కార్యక్రమంలో మరిపెడ మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సదర్‌ను సన్మానించిన ఎమ్మెల్యే



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 18, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలోని జామ మసీదు నూతన సదర్ ఎంఏ రహమాన్ ను మంగళవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. నూతన సదర్ గా ఎన్నుకోబడ్డ రహమాన్ అంకితభావంతో ముస్లిం సోదరులను ఏకతాటిపై తీసుకువచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ముస్లిం కమ్యూనిటీలో ఏవైనా సమస్యలు ఉంటే తన ద్రుష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని అన్నారు. ముస్లిం మైనార్టీల జీవితాల్లో నూతన వెలుగులు నింపడానికి మీరు, నేను కృషి చేద్దామని అన్నారు. ఈకార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

◆ మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు



**స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 18, (జనంసాక్షి) :**బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, జనగాం జిల్లా బిజెపి అధ్యక్షుడు సౌడ రమేష్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు బాల్నే శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యాయులను కోరారు. చిలుపూర్ మండలంలోని చిన్న పెండ్యాల, రాజవరం గ్రామాల్లోని హై స్కూల్ టీచర్లను కలిసి బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి కి నెం1 ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని మాజీఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, బిజెపి జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్, జిల్లా ఓబీసీ మోర్చాఅధ్యక్షుడు బాల్నే శ్రీనివాస్ గౌడ్ అభ్యర్థించడం జరిగినది. చిల్పూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు గంటె ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, రవీందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ముక్కెర శ్రవణ్ యాదవ్, మండల కోశాధికారి కాదుగాయ రమేష్, మండల నాయకులు కన్నెబోయిన అశోక్ యాదవ్,కట్ల అనిల్ ముదిరాజ్, కందుకూరి రజినీకార్,రమేష్,సంపత్,రాకేష్ శ్రీనివాస్ మరియు తదితరులు,నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉషా దయాకర్ రావు జన్మదిన వేడుకలు

**పెద్దవంగర ఫిబ్రవరి 18(జనంసాక్షి) :** ఎర్రబెల్లి ట్రస్ట్ ద్వారా పాలకుర్తి నియోజకవర్గంలో అనేకమైన సేవా కార్యక్రమాలు చేసిన ఘనత ఉషా దయాకర్ రావు దేనని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉషా దయాకర్ రావు పుట్టినరోజు సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఉషా దయాకర్ రావు సహకారంతో మండలంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్లతో పాటు శిక్షణ కూడా ఇవ్వడం జరిగింది అలాగే నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చిన గొప్ప మాతృ మూర్తి అని తెలిపారు.కరోనా సమయంలో ఆనందయ్య మందు తెప్పించి కరోనా పేషెంట్ లను ఆదుకున్న ఘనత , ఈజిఎస్ కూలీలకు టిఫిన్ బాక్స్‌లు వాటర్ బాటిల్ కూడా అందించిన ఘనత వారికే దక్కిందన్నారు ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలు చేసి నియోజకవర్గ ప్రజల గుండెల్లో నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫాక్స్ చైర్మన్ పాలకుర్తి యాదగిరి రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, మండల



పార్టీ ఉపాధ్యక్షులు కునుకుంట్ల వెంకన్న, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు యండి.ముజుబుద్దీన్, మాజీ సర్పంచ్‌లు విశ్వనాధుల జ్ఞానేశ్వరా చారి, వేముల రఘు,చింతల భాస్కర్, జాటోత్ రెడ్యా,మాజీ ఎంపీటీసీ ఎర్ర వెంకన్న,పిఏసిఎస్ డైరెక్టర్ అనపురం రవి,గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్యా శ్రీను, గ్రామ పార్టీ కార్యదర్శులు రాంపాక నారాయణ, జాటోత్ సీతారాం, యూత్ నాయకులు జాటోత్ శంకర్, దారావత్ నవీన్,గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు మందపురి సతీష్, ధర్మారపు యాకయ్య, రాయారపు స్వామి, ముద్దసాని హరి, శ్రీరాం యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ దుర్గమ్మ పండుగలో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి

**రాయపర్తి,ఫిబ్రవరి 18(జనంసాక్షి):** రాయపర్తి మండలంలోని రావుల తండాలో దుర్గమ్మ తల్లి పండుగలో,కొండూరు గ్రామంలో యాదవుల నిర్వహించే ఎల్లమ్మ పండుగ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి. భక్తులతో కలిసి వారు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకం,అర్చనలు చేసి, గ్రామ ప్రజలతో కలిసి పండుగలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుర్గమ్మ,ఎల్లమ్మ తల్లి అనుగ్రహం మన అందరికీ లభించాలని కోరుకున్నారు.ఆధ్యాత్మిక వేడుకలు మన సంస్కృతి సంప్రదాయాలను మరింత గొప్పగా నిలబడతాయని అన్నారు. దేవతామూర్తుల పూజల ద్వారా మన మనోశాంతి పెరుగుతుంది,కుటుంబాలలో ఐక్యత,ఆనందం ఏర్పడుతుందని అన్నారు.ఈ వేడుకలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



కృష్ణారెడ్డి,మాజీ టీపీసీసీ సెక్రెటరీ బిల్లా సుధీర్ రెడ్డి,నాయకులు మచ్చ నీలయ్య,ఆకుల సురేందర్ రావు,ఈరెడ్డి నరసింహారెడ్డి,గోవర్ధన్ రెడ్డి, ఉల్లెంగుల నరసయ్య,విజయ్,కాశీనాథం,పార్టీ శ్రేణులు,సీనియర్ నాయకులు,గ్రామ నాయకులు,స్థానిక ప్రజలు,మహిళా సంఘాలు, భక్తులు,గ్రామపెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాల జాతర

◆ మొక్కులు సమర్పించుకున్న గౌడ సంఘం సభ్యులు





**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 18(జనంసాక్షి):** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని విఠల్ నగర్‌లో ఉన్నటువంటి తాటి వనంలో పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజీవ్ చౌక్‌లో ఉన్న గౌడన్నల జెండా వద్ద మహిళలు నెత్తిన బోనమెత్తి, భక్తి శ్రద్ధలతో తాటి వనంలో నిర్మించనున్న ఎల్లమ్మ ఆలయం వద్ద బోనం సమర్పించారు. గౌడ సంక్షేమం సంఘం ఆత్మీయ సమ్మేళనానికి గౌడ కులస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. దేవత మూర్తికి ఆచార సాంప్రదాయ పద్ధతిలో మొక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా బోనాల నిర్వాహకులు కంభగోని సుదర్శన్ గౌడ్ , బొమ్మ భూమయ్య గౌడ్, గండి కుమార్ గౌడ్ మాట్లాడుతూ వచ్చే సంవత్సరం లోపు ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి అన్ని విధాలుగా సహకరిస్తామని, దీనికి బాధ్యులుగా బొమ్మ భూమయ్య గౌడ్, గండి కుమార్ గౌడ్ వ్యవహరిస్తారని పేర్కొన్నారు. గౌడ కులస్తుల కుల దైవమైన ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించడం ఆనందంగా ఉందన్నారు నిర్వాహకులు. అలాగే ఆలయ నిర్మాణానికి తన వంతుగా సుదర్శన్ గౌడ్ యాభై ఒక్క వేల రూపాయలు, పది క్వింటాళ్ల రాడ్‌ను అనగోని కుమారస్వామి గౌడ్ ఇవ్వడానికి ముందుకొచ్చారు. ఈ వేడుకల్లో గౌడ సంక్షేమ సభ్యులు, మహిళా భక్తులు, కుటుంబసభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణలో మరోసారి కులగణన రీసర్వే

◆ కుల గణన సర్వేలో భాగంగా తప్పిపోయిన దరఖాస్తుదారులకు పొడిగించిన గడువు

◆ చిటమట రఘు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

**ఏటూరునాగారం, ఫిబ్రవరి 18, (జనంసాక్షి) :** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు మాట్లాడుతూ, ఏటూరునాగారం మండల ప్రజలకు తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మరోసారి రీసర్వే చేపట్టనున్న రాష్ట్ర ప్రభుత్వం, తప్పిపోయిన ప్రతి ఒక్క కుటుంబం సర్వే చేపట్టకోవాలి అ న్నారు. తెలంగాణ ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నిర్వహించి గొప్ప నిర్ణయం తీసుకుంది. ఈ సర్వే ద్వారా కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలు, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే చేపట్టింది, కుల గణన సర్వేలో తప్పిపోయినటువంటి కుటుంబ సభ్యులకు కూడ మళ్లీ రీసర్వే చేపట్టడం జరుగుతుంది, రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 28 వరకు తేదీని పొడగించి వెసులుబాటు కల్పించింది, ఉపాధి కోసం వివిధ పనుల కోసమని పట్టణాలు చేరిన గ్రామస్తులు కూడా ఆన్లైన్ ద్వారా కూడా సర్వే చేసుకోవచ్చు లేదంటే స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. అదేవిధంగా అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉన్నారు, కులగణన సర్వే ద్వారా ప్రతి ఒక్క కుటుంబానికి ఆర్థిక లబ్ధి చేకూరాలని ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుందని అన్నారు. తప్పిపోయినటువంటి ప్రతి ఒక్కరు నమోదు చేసుకుని సర్వేను విజయవంతం చేయాలని తెలిపారు.



## చట్టాలపై మహిళలకు అవగాహన ఉండాలి

**భీమదేవరపల్లి,ఫిబ్రవరి 18(జనంసాక్షి) :** భీమదేవరపల్లి మండలం ముల్కనూరు గ్రామంలో మంగళవారం మార్గదర్శి మహిళా అభ్యుదయ సంస్థ సఖి అవగాహన కార్యక్రమం నిర్వహించ డం జరిగింది.ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి, సఖి కేసు వర్కర్ భారతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సఖి సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశాలు, అందించే సేవల గురించి వివరించారు. ప్రతి మహిళకు చట్టాలపై అవగాహన ఉండాలని అన్నారు. మహిళలపై గృహ హింస, లైంగిక వేధింపులు, పనిచేసే చోట వేధింపులు, అత్యాచారాలు జరిగినప్పుడు సఖి సెంటర్ పనిచేస్తుందని అన్నారు. సమస్యలు ఎదురైనప్పుడు ఉమెన్స్ హెల్ప్ లైన్ 181, చైల్డ్ లైన్ నెంబర్ 1098 కాల్ చేస్తే తక్షణ సహాయం లభిస్తుందన్నారు. 08702452112, 73829 83088 నెంబర్‌కు ఫోన్ చేస్తే బాధిత మహిళలకు సహాయం అందించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఎగ్జిక్యూటివ్ కుమారస్వామి, మార్గదర్శి మేనేజర్ పద్మ, కార్యదర్శి అనూష, పాలకవర్గ సభ్యులు స్వప్న, స్రవంతి, అంజలి, ఎస్ ఎస్ జి మెంబర్స్ పాల్గొనడం అయినది.



## ఆకట్టుకున్న చిందు యక్షగాన ప్రదర్శన



**పాలకుర్తి, ఫిబ్రవరి 18(జనంసాక్షి) :** మండల కేంద్రంలో చిందు యక్షగాన కళాకారుల ప్రదర్శన అందరిని ఆకట్టుకున్నాయి. మంగళవారం అండర్ బుక్ ట్రస్టు నిర్వాహకులు డాక్టర్ అరూరి సుధాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సుధా టెక్నో స్కూల్ ఆవరనలో నిర్వహించిన చిందు యక్షగాన నాటక ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో చిందు యక్షగానంలో పౌరాణిక కథలతో పాటు పలు సామాజిక అంశాలపై ప్రముఖ చిందు కళాకారుడు పద్మశ్రీ గడ్డం సమ్మయ్య, శ్రీనివాస్, సంజీవ, రఘుపతి, సోమరాజు బృందాలు ప్రదర్శనలు ఇచ్చారు. కళాకారులు పౌరాణిక పాత్రల్లో ఒదిగిపోయారు. ఆనంతరం పద్మశ్రీ గడం సమ్మయ్యతో కళాకారులు కళా ప్రదర్శన ఇచ్చారు. కళాకారులు పౌరాణిక పాత్రల్లో ఒదిగిపోయారు. అనంతరం పద్మశ్రీ గడ్డం సమ్మయ్యతో కలిసి సుధాకర్ కళాకారులను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యక్షగాన కళారూపాలను ప్రదర్శిస్తూ ఆ కళకు జీవం పోస్తున్నారని అన్నారు. చిందు యక్షగాన కళారూపాలు ఎంతో మందికి ఇప్పటికీ జీవనోపాధిని అంధిస్తుందని అన్నారు. అంతే కాకుండా ప్రజలకు సైతం వినోదాలను కలిగిస్తున్నాయని తెలిపారు.

## రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

◆ చలో హైదారాబాద్ విజయవంతం చేయాలని కోరిన ఇఫ్టూ నాయకులు



**రామకృష్ణపూర్, ఫిబ్రవరి18(జనంసాక్షి):** గత ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని ఇఫ్టూ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారానికి ఈ నెల 20 వ తేదిన తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ, అరుణోదయ కళాకారులతో క్యాతన్ పల్లి మున్సిపాలిటీ లోనిస్థానిక రాజీవ్ చౌక్‌లో ప్రచారాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల్లో భాగంగా వెంటనే ఆరు గారెంటిలను అమలు చేయాలని, మహిళలకు 2500, వృద్దులకు 4000, రూపాయలు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు బంధు, సింగరేణి కార్మికుల సొంతింటి పథకం, నూతన భూ గర్భ గనులను వెంటనే ఏర్పాటు చేయాలని 20వ తేదిన హైదారాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహా ధర్నాలో అధిక సంఖ్యలో కార్మిక లోకం పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లన్న, జ్యోతి, అరుణ, గజ్జి మల్లేష్, వెంకటేష్, అప్పారావు, శేఖర్, రంజిత్, సత్యం, నర్సయ్య, మల్లయ్య, ఉమాలక్ష్మి పాల్గొన్నారు.

## పిల్లల ఎదుగుదలకు మార్షల్ ఆర్ట్స్ ఎంతో అవసరం



**లక్షట్టిపేట,(జనంసాక్షి) :** ఎదుగుతున్న పిల్లలకు మార్షల్ ఆర్ట్స్ ఎంతో అవసరమని డ్రాగన్ స్వార్డ్స్ కుంగ్ ఫూ అకాడమీ అధ్యక్షులు బొడ్డు రాజమల్లు పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన కుంగ్ ఫు, కరాటే రాష్ట్రస్థాయి పోటీలలో డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థులు కటాస్ భాగంలో రాజ్ కుమార్, అనాస్, అస్త్రోస్, కె.మణిదీప్, శివకుమార్, ఐషిక, అనిరుద్ గోల్డ్ మెడల్స్, జి. మణిదీప్, రామ్ చరణ్, రుద్రతేజ్, వీరు సిల్వర్ మెడల్స్, రిషిత్ వర్మ బ్రాస్ మెడల్, వెపన్స్ భాగంలో స్నిగ్ధ, రాజ్దీప్ సింగ్ గోల్డ్ మెడల్స్ సాధించారు. వీరిని అయన అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. మారిన మానవ జీవన విధానంలో శారీరక, మానసిక దృఢత్వం ఎంతో అవసరమన్నారు. తద్వారా క్రమశిక్షణ అలవడి మంచి పౌరులుగా ఎదుగుతారన్నారు. ఆత్మ రక్షణ విద్యలు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయన్నారు.

# వరిలో యూరియా అతిగా వినియోగించవద్దు

◆ మండల వ్యవసాయ అధికారి శైలజ



**ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 18, (జనంసాక్షి) :**వెంకటాపూర్ మండలం రామానుజపుర్ గ్రామంలో జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా వరిలో వెదజల్లే పద్ధతిపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. వ్యవసాయశాఖ ద్వారా ఇన్పుట్స్ రైతులకు పిఎస్బి, సూడొమొనాస్ సబ్సిడీపై పంపిణీ చేశమని మండల వ్యవసాయ అధికారి యం శైలజ తెలిపారు.ఇటీవల కాలంలో వరిసాగు ఖర్చు బాగా పెరిగింది. కూలీలపై ఖర్చు పెరగడం, కూలీలు సకాలంలో లభ్యం కావడం కష్టంగా మారింది. తరుచుగా వచ్చే వర్షాభావ పరిస్థితుల వలన సకాలంలో వరి నాట్లు వేయలేకపోతున్నారు. కొన్ని పరిస్థితులలో సకాలంలో నీరందక ముదురు నారు నాటుట లేదా నారు దెబ్బతినడం వల్ల నాట్లు సకాలంలో పడక దిగుబడులు తగ్గడం గమనిస్తున్నాం. ఇలాంటి పరిస్థితులలో సాగు ఖర్చు తగ్గించుకొని, కూలీల సమస్యను అధిగమిఒచడానికి ప్రత్యామ్నాయ పద్ధతి. ఈ సాగు వలన కలుగు ఉపయోగములు. విత్తనం ఎకరానికి 10-15 కిలోలు ఆదా అవుతుంది. పంట 7-10 రోజుల ముందుగా కోతకు వస్తుంది. నారు పెంపకం, నారు పీకడం, నాట్లు వేసే పని ఉండదు కాబట్టి సాగు ఖర్చు ఎకరానికి రూ.3500/- నుండి రూ.4500/- వరకు తగ్గుతుంది. మొక్కల సాంద్రత సరిపడా వుండటం వలన దిగుబడి 10-15 శాతం వరకు పెరుగుతుంది. తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణం విత్తుకోవచ్చు. కూలీల కొరతను అధిగమించవచ్చు. కూలీలపై ఆధారపడడం తగ్గుతుంది. పంట తొలిదశలో నీరు నిలగట్టక ఆరుతడిగా సాగుచేయడం వలన కలుపు సమస్య ఎక్కువ ఉంటుంది. అందువల్ల ఈ పద్ధతిలో కలుపు మందును తప్పనిసరిగా వాడాలి. ఒక ఎకరాకు ప్రెటిలాక్లోర్ 600 మి.లీ.లు లేదా పైరజో సల్ఫ్యూరాన్ ఇథైల్ 80 గ్రా. మందును 25 కిలోల పొడి ఇసుకలో కలిపి విత్తిన 3-5 రోజుల మధ్య (మొలకలు పచ్చగా తిరిగిన తర్వాత) పొలంలో పలుచగా నీరు పెట్టి కలుపు మందును చల్లాలి. ఈ తర్వాత పొలంలోని నీటిని తీసివేయకుండా జాగ్రత్త పడాలి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సునీల్ కుమార్, దేవేందర్, సారంగం, రవీందర్, కుమార్, రాజు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థిని గెలిపించండి

◆ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్



**నర్సంపేట, ఫిబ్రవరి 18(జనంసాక్షి) :**నల్గొండ- వరంగల్- ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా బిజెపి బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి కి మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ పాల్గొని ఉపాధ్యాయ ఓటర్లను కలిసి ఓటుని అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పులి సరోత్తం రెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయునిగా మూడున్నర దశాబ్దాలకు పైగా అనుభవమున్న వారని, ఆది నుండి ఉపాధ్యాయుల సమస్యల గురించి గళం ఎత్తుతూనే ఉన్నారని తెలిపారు. జీవో 317 వలన ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పోరాడారనీ అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉండి, ఉపాధ్యాయుల సమస్యలను అర్థం చేసుకొని, సమస్యల పరిష్కారానికై పోరాడిన వారిలో సరోత్తం రెడ్డి ముఖ్యులని అన్నారు. ఓటర్ల వారి అభిప్రాయ సలహాలు తీసుకొని మొదటి ప్రాధాన్యత ఓటు బిజెపికి వేయాలని ప్రతి ఒక్క ఓటర్లకు విన్నవించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్, ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, నల్గొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, పరకాల కాంటెస్ట్ అభ్యర్థి కాళీ ప్రసాద్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, గుగులోత్ స్వరూప, బైరి మురళీకృష్ణ, మల్లాడి తిరుపతిరెడ్డి, రాంబాబు, నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, నియోజకవర్గం నాయకులు, మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం డైరీ క్యాలెండర్‌ను ఆవిష్కరించినా



**ఏటూరునాగారం,ఫిబ్రవరి 18, (జనంసాక్షి):**గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం 2025 డైరీ మరియు క్యాలెండర్లను ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్రా ఐఏఎస్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం తెలుగు రాష్ట్రాల కన్వీనర్ పొదెం కృష్ణ ప్రసాద్ హాజరై ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, గిరిజన సంక్షేమ శాఖలో మాతృసంఘంగా స్థాపితంమై ఇప్పటికీ 40 వసంతాలు పూర్తి చేసుకొని ఉపాధ్యాయుల యొక్క అనేక అపరిస్కృతమైన సమస్యలను పరిష్కరించి, ఆనాడు మూడు నాలుగు నెలలకు జీతభత్యాలు తీసుకుంటున్న ఉపాధ్యాయులను ప్రతినెల 1వ తారీఖున జీతం తీసుకునే విధంగా ఉద్యమం ద్వారా సాధించుకోవడం జరిగింది. ఈనాడు ప్రత్యేక సర్వీస్ రూల్స్‌ను కూడా తీసుకొనుటకు దోహదపడినదని చెప్పక తప్పదు. గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఇతర ఉపాధ్యాయ సోదర సంఘాలు సైతం వివక్షత చూపుతున్న తరుణంలో తనదైన శైలిలో ఉద్యమాన్ని బలోపేతం చేసి గిరిజన సంక్షేమ శాఖలో అనేక సమస్యలను సాధించుకుంటూ ఇతర సోదర సంఘాలకు దీటుగా ప్రత్యేక స్థానం గిరిజన సంక్షేమ శాఖ విద్యా విభాగంలో సుస్థిరంగా ఏర్పరచుకొని, ప్రస్తుతం మొదటి తారీకు నాడు జీతం తీసుకొ నుటకు గెస్ట్ ఎడ్మాస్టర్స్ పోస్టుల సైతం ప్రభుత్వంతో కొట్లాడి సాధించుకోవడంలో ఎంతో కృషి ఉంది. అట్లాగే ఉపాధ్యాయుల రెగ్యులరైజ్ చేయడంలో పదోన్నతుల్లో గాని ఇతరాతర కార్యక్రమంలో ముందంజలో ఉన్నది అన్నారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ పోచం, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ క్షేత్రయ్య, ఏసీ ఎన్నో కోడి రవీందర్, జిసిడిఓ సుగుణ, గాజిటెడ్ హెడ్మాస్టర్ ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మడే నాగేశ్వరరావు, కల్తీ శ్రీనివాస్, వేణుగోపాల్, సతీష్, దయాసాగర్, రాష్ట్ర శాఖ కార్యదర్శి నల్లెబోయిన సమ్మయ్య, తదితర ఉపాధ్యాయులు మరియు హెచ్ డబ్ల్యు ఓలు,ప్రాజెక్టు అధికారి గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

# మడగూడెంలో బాలకుమారస్వామి జాతర



**గంగారం, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :**మడగూడెం గ్రామంలో బాలకుమారస్వామి జాతర ఈ నెల 22, 23, 24 తేదీల్లో జరుగుతోందని సుంచ సారయ్య అన్నారు.మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం మడగూడెంలో కొలువై ఉన్న బాలకుమారుణ్ణి చుంచ వశీయులు రెండేళ్ల కొకసారి జాతర నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా ఫిబ్రవరి 22, 23, 24 తేదీల్లో ఘనంగా జాతర నిర్వహించడమే కాకుండా క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చుంచ సారంగదర్, శ్రీనివాస్, రాజేష్, మద్దెల సమ్మక్క చుంచ వంశీయులు పాల్గొన్నారు.

# కీ.శే. గోగుల జయశ్రీ కి నివాళులు అర్పించిన

◆ బిజెపి ఎంపీ ఈటల రాజేందర్



**నర్సంపేట, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ రెడ్డి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డిల మాతృమూర్తి గోగుల జయశ్రీ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని నర్సంపేటలోని వారి స్వగృహానికి వెల్లి జయశ్రీ చిత్రపటానికి మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్, మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కొండేటి శ్రీధర్, కాళి ప్రసాద్, తిరుపతి రెడ్డి, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలి

◆ జిల్లా సహకార శాఖ అధికారి వాల్య నాయక్




**చిట్యాల, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహార ం అందించాలని జిల్లా సహకార శాఖ అధికారి వాల్య నాయక్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, రిజిస్టర్లు ,రికార్డులు, తరగతి గదులు, విద్యార్థుల ఆహార వంటగది, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్ ,విద్యార్థుల కోసం తయారుచేసిన భోజనమును పరిశీలించి కామన్ డైట్ మెమోను పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. వారికి అందుతున్న సౌకర్యాల గురించి విద్యార్థులతో ముచ్చటించారు.అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల నుంచి భోజన నాణ్యత పై ఫీడ్ బ్యాక్ తీసుకొని, వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా మెనూ ప్రకారం పక్కాగా అమలు చేయాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం చదువు అత్యంత ప్రాధాన్యమైనవని, పాఠశాల వసతులు, భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి వ్యత్యాసం రావద్దు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలని పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో జయశ్రీ, పంచాయతీ సెక్రెటరీ రవికుమార్ ప్రిన్సిపాల్స్ రమేష్, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి



**స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 18, (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని పద్మావతి గార్డెన్లో నేడు 19 బుధవారం నిర్వహించు సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలకు గిరిజనులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గసంత్ సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కన్వీనర్ డిఆర్డిఓ వసంత అన్నారు.సద్గురు శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాల సందర్భంగా స్టేషన్ ఘన్పూర్ నియోజ కవర్గ సంత్ సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కన్వీనర్ డిఆర్డిఓ వసంత ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్గన్పూర్ ఆర్డీవో వెంకన్న, తహ సిల్దార్ వెంకటేశ్వర్లు ఆర్ఐలు శ్రీకాంత్ , సతీష్, స్టేషన్గన్పూర్ నియోజకవర్గ లంబాడ నాయకులు రాజేష్ నాయక్ ,కొర్ర వెంకటేష్ నాయక్ ,స్వామి నాయక్, రమేష్ నాయక్,శ్రీను నాయక్, చిరంజీవి నాయక్ ,హుస్సేన్ నాయక్ పాల్గొన్నారు.

# సాంకేతిక విజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన




**ఏటూరునాగారం,(జనంసాక్షి) :**సాంకేతిక విజ్ఞానాన్ని విద్యార్థులు పెంపొందించుకోవాలని పీఎం ఎస్ఆర్ఐ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల స్కూల్ అసిస్టెంట్ లక్ష్మణ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు 130 మంది కలిసి హనుమకొండలోని ఎన్ఐటీ యూనివర్సిటీని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాంకేతిక విద్య, శాస్త్రీయ విద్య పెంపొందించేందుకు స్టెమ్ సంస్థ ద్వారా స్టడీ టూర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ‘ఇంగ్లీష్, మ్యాథ్స్, ఫిజికల్స్ సైన్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. భవిష్యత్ లో క్రమశిక్షణతో కూడిన విద్యతో ఉన్నత స్థాయికి చేరేందుకు ఈ టూర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పలు అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లయ్య, రాజు, రజిని, రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ పరకాల మండల కమిటీ ఎన్నిక



**పరకాల, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :**పరకాల పట్టణంలోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో మంగళవారం రోజున ఎస్ఎఫ్ఐ పరకాల మండల నూతన కమిటీని హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మడికొండ ప్రశాంత్, కార్యదర్శిగా కోగిల ప్రేమ్, ఉపాధ్యక్షులుగా గౌతం కుమార్, ప్రశాంత్, సహాయ కార్యదర్శిగా అనిల్, గణేష్, సభ్యులుగా సాయి, నాని, సిద్దు, దివ్య, మానస, అంజలి, నందిని, కావ్య శ్రీ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్య రంగ సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాడి ఏడాదిన్నర అయినప్పటికీ ఇప్పటివరకు విద్యారంగ సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 7వేల 200ల కోట్ల స్కాలర్షిప్స్ , ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నాయన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేక విద్యార్థులు అద్దే భవనల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ విద్య సంస్థలలో చదువుకునే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయలేక సతమతమవుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్య శాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటని, వెంటనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యలను పట్టించుకోని పరిష్కరించాలన్నారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జశ్వంత్, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ హేమంత్ ,బొచ్చు ఈశ్వర్, చెన్నూరి సాయికుమార్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత ఉదిత్ రాజ్‌ను అరెస్ట్ చేయాలి

◆ పసుల వినయ్ అంబేద్కర్




**పరకాల రూరల్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి):**బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షురాలు బెహెన్జీ మాయావతిపై కాంగ్రెస్ నేత ఉదిత్ రాజ్ చేసిన వ్యాక్యాలను ఖండిస్తూ వెంటనే అతన్ని అరెస్టు చేయాలని బహుజన సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పసుల వినయ్ అంబేద్కర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకున్నా భారతదేశ బహుజన సమాజానికి బెహెన్జీ ఓ ధైర్యం అని అన్నారు.ఉదిత్ రాజ్ లాంటి ఉన్మాదులను కాంగ్రెస్,బిజెపిలు పనిగట్టుకొని పెంచి పోషిస్తున్నాయని,దేశంలోని అణగారిన వర్గాల మనో ధైర్యం మాయావతి అని తెలిపారు.కాంగ్రెస్ అధినాయకత్వం ఆదేశాల మేరకే బెహెన్జీపై ఉదిత్ రాజ్ సంఘవిద్రోహ వ్యాఖ్యలు చేశారన్నారు.ఉన్మాది ఉదిత్ రాజ్‌ని ఉత్తరప్రదేశ్ పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.బాబాసాహెబ్ అంబేద్కర్‌పై, బహుజన వాదంపై తరచుగా ఇలాంటి ఉన్మాద చర్యలు పునరావృతం కాకుండా ఉండాలంటే బహుజన్ సమాజ్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసుకోవడం ఒక్కటే మార్గమని పిలుపునిచ్చారు.దేశంలోని మనువాద పార్టీలు,మాయావతిని విధానపరంగా, సిద్ధాంతపరంగా ఎదుర్కొనే దమ్ములేక దొంగ చాటుగా చిన్నాచితకా నాయకులచే విధ్వంసకర వ్యాఖ్యలు చేయిస్తున్నాయని, దేశంలోని బహుజన సమాజం యొక్కఆత్మస్థైర్యాన్ని దెబ్బతీ యాలనే భయంకరమైన కుట్రలు దశల వారీగా జరుగుతూ ఉన్నాయన్నారు. అందులో భాగంగానే ఇటీవల నిండు పార్ల మెంటులో అమిత్‌షా అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలే రుజువు అని తెలిపారు.ఉదిత్ రాజ్ అనే కాంగ్రెస్ నాయకుడు నిన్న ఒక ప్రెస్ మీట్‌లో బహిరంగంగా బెహెంజీ మాయావతిని చంపుతామని చేసిన విధ్వంసకర వ్యాఖ్యలను ఖండిస్తూ తక్షణమే అరెస్టు చేయాలని, చట్ట పరంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# స్టూడెంట్స్ సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలి

◆ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**స్టూడెంట్స్ సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం మండల ప్రత్యేక అధికారులతో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, అంగన్ వాడి కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, సంక్షేమ వసతి గృహాల్లో అల్పాహారం, భోజన సౌకర్యాలు, విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేయు అంశాలపై కలె క్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహ సంక్షేమ గృహాలు, అంగన్ వాడి కేంద్రాలలో అల్పాహారం, భోజన సౌకర్యాలు అమలును మరింత మెరుగు పరిచేందుకు మండల ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. నేటి నుండి అన్ని మండలాల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాల్లో భోజన నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆదేశం చారు. ఇదొక నిరంతర ప్రక్రియగా జరగాలని సూచించారు. ఆహార పదార్థాల శుభ్రత, పోషక విలువలు, వంటగదుల నిర్వహణ, భోజన పరిమాణం, మెనూ అమలు తదితర అంశాలను గమనించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ చర్యల ద్వారా విద్యార్థులకు అధిక పోషక విలువలున్న ఉత్తమమైన భోజనం అందించాలనేది ఉద్దేశ్యమని తెలిపారు.



మండల ప్రత్యేక అధికారులు పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలను సందర్శించి, అందుతున్న సౌకర్యాలను సమీక్షించాలని ఆదేశించారు. విద్యార్థులకు అందుతున్న మెను, సౌకర్యాలను తనిఖీ చేయాలని, తగినన్ని వసతులు కల్పించబడుతున్నాయా అనే విషయాన్ని పరిశీలించాలని సూచించారు. అలాగే టీచింగ్ సిబ్బంది సమయ పాలనను క్షుణ్ణంగా పరిశీలించి, పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ ఎంఎల్ఏకు వినతి పత్రం



**అదిలాబాద్ ప్రతినిది, (జనంసాక్షి) :**మాల సంక్షేమ సంఘం ఆదిలాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ను కలిసి యస్ సి వర్గీకరణ అంశంపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని కోరారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014 నుండి 2024 రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలు చేయబడిన పథకాలు విద్యా, ఉద్యోగం స్వయం ఉపాధి, దళిత బంధు, దళిత బస్తి, రాజకీయ అన్ని రంగాలలో మాలలకు మాల ఉప కులాలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఎస్సీ వర్గీకరణను పునః సమీక్షించి 2024 జనాభా లెక్కల ప్రకారం మాలలకు న్యాయం జరిగే విధంగా ఎంపరికల్ డాట సేకరించి రాజ్యాంగబద్ధంగా వర్గీకరణ చేయాలని మాల సంక్షేమ సంఘం ఆదిలాబాద్ జిల్లా శాఖ తరపున డిమాండ్ చేయడం జరిగింది, ఇందులో భాగంగా జిల్లా మాల సంక్షేమ సంఘ క్యాలెండరు ఆవిష్కరణ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్, మేకల మల్లన్న,బేర దేవన్న, ఎరదండి సుషీల్, కాటం రమేష్,ఆశన్న, ఇద్రవెల్లి అధ్యక్షులు శాంతపురి రాజేశ్వర్ , ఎర సుదీర్, బోండ్ల రమేష్ , పాశం రాఘవేంద్ర, మేదరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పోడుభూముల సమస్యను పరిష్కరిస్తాం



**పెంచికల్ పేట్ ఫిబ్రవరి,18, (జనంసాక్షి) :** పెంచికల్ పేట్ మండలంలోని కొండపల్లి , పోడు రైతుల, భూములను ఫారెస్ట్ అధికారులు, స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నం చేస్తుండగా , ఆ గ్రామరైతులు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ, దండే. విట్టల్‌కు తమ సమస్యలను మంగళవారం రోజున తెలపడంతో, ఆయన తమ గ్రామంలోని పొలానికి వెళ్లి పరిశీలించడం జరిగిందని అన్నారు. చీటికీ మాటికి, రైతుల వద్దకు వెళ్లి, ఫారెస్టు అధికారులు, ఇబ్బందులను పెడితే ఊరుకునేది లేదని, ఫారెస్ట్, రెవిన్యూ కలిసి జాయింట్ సర్వే చేసి ,హద్దులు పెట్టేవరుకు , రైతుల జోలికి పోకుండా ఉండేదుకు, అవసమైతే ఢిల్లీకి వెళ్లి, కేంద్ర అటవీశాఖ మంత్రితో మాట్లాడుతా అని రైతులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి. చంద్రమౌళి,కాంగ్రెస్ నాయకులు.సముద్రాల. రాజన్న, రాచకొండ కృష్ణ, ఎల్కరి. సుధాకర్, శంకర్ గౌడ్ మరియు రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎస్సీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా తలారి రాజు




**నస్పూర్, ఫిబ్రవరి 18, (జనంసాక్షి):** షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా నస్పూర్ పట్టణానికి చెందిన తలారి రాజు నియమితులయ్యారు. మంగళవారం శ్రీరాంపూర్ లో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.నర్సింగ్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ షెడ్యూల్డ్ కులాల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రభుత్వం ఎస్సీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలన్నారు.షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగ యువతీ,యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.ఎస్సీ వర్గీకరణ వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.నియోజకవర్గ అధ్యక్షుడిగా గుమ్మడి శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షుడిగా శీలం రంజిత్ కుమార్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పుట్ట రవి,చెవుల వాసు,తరాల విజయ్,చీమల రాజలింగు, రాములు,కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు కన్న తల్లి చెంతకు చేరిన ఆడ శిశువు



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 18(జనంసాక్షి):** అమ్మకానికి గురైన ఆడ శిశువు ఎట్టకేలకు తల్లి చెంతకు చేరింది. చెన్నారావుపేట మండలంలోని బాపునగర్ గ్రామంలో ఓ కుటుంబానికి ఆడ శిశువు జన్మించిన కొద్ది రోజులకు అమ్మకం చేపట్టడంతో బాపునగర్‌లో ఆడపిల్ల అమ్మకం. అని జనం సాక్షి దినపత్రికలో కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన చైల్డ్ వెల్ఫేర్ జిల్లా కమిటీ చైర్ పర్సన్ వసుధ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి పలు రకాలుగా గ్రామ పెద్దల సమక్షంలో ఆడ శిశువు కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. దీంతో ఆడ శిశువు అనారోగ్య కారణాలవల్ల తమ అక్కయ్య వాళ్ళ ఇంటి వద్ద ఉంచినట్లు తెలిపి తీసుకొని రావడంతో అగ్రిమెంట్ పత్రాలు రాయించుకొని కన్నతల్లికి ఆడ శిశువును అప్పగించారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ జిల్లా కమిటీ సభ్యులు మధు, సుజాత, రామలీల, షాహేదా, మేఘ్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**పరకాల, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :**పరకాల రూరల్ మండలం కామారెడ్డి పల్లి గ్రామం లో మంగళవారం రోజున బీజేపీ సీనియర్ నాయకులు కొమ్మిడి మహేందర్ రెడ్డి తల్లి కొమ్మిడి కాంతమ్మ ఇటీవల అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్రా కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి పరామర్శించారు.ఈ కార్యక్రమం లో పరకాల మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్, బీజేపీ నాయకులు తండ కుమారస్వామి, ఎదునూరి లింగయ్య, చిర్ర చక్రపాణి,మల్లారెడ్డి, జన్ను లింగయ్య, ప్రమోద్ కుమార్, కొమురయ్య,తడుక సురేష్, గార్లు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.